www.citytimesnews.com

# సిటీటైమ్స్

తెలుగు దినపత్రిక

Hyderabad | Adilabad | Rangareddy | Nalgonda | Medak | Mahaboobnagar | Karimnagar | Warangal | Khammam | Nizamabad

సంపుటి - 25 | సంచిక - 386 | హైదరాబాద్ | సోమవారం | తేదీ:21.07.2025 | పేజీలు 8 | వెల రూ.3 | epaper.citytimesdaily.com

## 4 రోజులు మస్త్ వానలు

హైదరాబాద్, సిటీ టైమ్స్

తెలుగు రాష్ట్రాల్లో నైరుతి రుతుపవనాలు మళ్లీ చురుగ్గా మారుతున్నాయి. గత కొన్నిరోజులుగా మళ్లీ వర్షా లు కురుస్తున్నాయి. మరో మూడు నాలుగు రోజులు కూడా భారీ వర్షా లు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. మరోవైపు బంగాళాఖాతంలో ఈనెల 24వ తేదీ నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. ఈ ప్రభావంతో రాబోయే మూడు నాలుగు రోజులు భారీ వర్షా లు పడే అవకాశం ఉంది.

2లో..

## అప్పుల బాధతో ఐదుగురు ఆత్మహత్య



6లో..

## ఇయ్యాల్టి ముచ్చట

- చిన్ని చిన్ని వానలకే.. హైటెక్ రోడ్లు హైజాక్!
- గుంతల మధ్య డ్రైవింగ్ కాదు.. నడకే ఓ అడ్వెంచర్ ట్రాక్!
- మెట్రో ఎక్కితే ఎక్కడ దిగాలో.. మనకి కాదు, దేవుడికే మ్యాప్!
- వర్షం వరమైతే ఓకే..గుంతల్లో పడి చచ్చినాకా మెలుకువ ప్రభుత్వానికి ర్యాప్!?



శంకరి శివకుమార్ ముదిరాజ్

## ఎంఐఎంతో దోస్తీ ఉన్న కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లను

- నేను ఏ పార్టీలో చేరను: రాజాసింగ్
- ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలంటే చేస్తా
- అధిష్టానం ఆదేశిస్తే శిరసావహిస్తా
- గోషామహల్‌లో బై ఎలక్షన్ వచ్చిన ఇబ్బందేం లేదు
- లాల్‌దర్వాజ సింహవాహిని దర్శనం

2లో..



హైదరాబాద్, సిటీ టైమ్స్

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి షాకింగ్ కామెంట్స్ చేశారు. ఎంఐఎంతో దోస్తీ ఉన్న కాంగ్రెస్ పార్టీలోకి తాను అస్సలు వెళ్లను తెలపారు. తాను ఏ పార్టీలో చేరను అని స్పష్టం చేశారు. బీజేపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉంటాను అని, ఎమ్మెల్యే పదవికీ బీజేపీ రాజీనామా చెయ్యమంటే చేస్తాను అని చెప్పారు. గోషామహల్‌లో ఉప ఎన్నిక వస్తే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని రాజాసింగ్ చెప్పుకొచ్చారు. ఆదివారం ఉదయం లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మ వారిని ఎమ్మెల్యే రాజాసింగ్ దర్శించుకున్నారు.

## గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు కోటి నజరానా



8లో..

# బోనమెత్తిన పట్నం



- భాగ్యనగరంలో బోనాల సందడి - అమ్మవారి ఆలయాలకు పోటెత్తిన భక్తులు - చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయానికి క్యూ
- పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రులు పొన్నం, వెంకట్‌రెడ్డి
- లాల్ దర్వాజాలోని సింహవాహిని మహాకాళి ఆలయం

2లో..

## వేలాది మందిగా తరలివచ్చిన భక్తులు

హైదరాబాద్, సిటీ టైమ్స్

ఆషాఢ మాసంలో బోనాల పండుగను పురస్కరించుకుని ఆదివారం నగరంలోని మహాకాళి అమ్మవారి ఆలయాలకు భక్తులు, పలువురు రాజకీయ నాయకులు పోటెత్తారు. లాల్ దర్వాజలోని సింహవాహిని మహాకాళి ఆలయానికి వేలాది మంది భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. సంప్రదాయం ప్రకారం భక్తులు స్వామివారికి బోనం సమర్పించారు. అంబర్ పేట, నింబోలిగడ్డలోని మహాకాళి ఆలయాల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పూజలు చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చార్మినార్ లోని భాగ్య లక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితో హీరో దుల్కర్ సల్మాన్ భేటీ



2లో..

## గుండెపై చేయి వేసి 'జై తెలంగాణ' అనండి!

బోరబండ, సిటీ టైమ్స్

హైదరాబాద్ నగరంలోని బోరబండలో ఆషాఢ బోనాలు ఘనంగా సాగుతున్నాయి. మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్ ఆధ్వర్యంలో వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి హాజరై.. అమ్మవారికి బోనం సమర్పించారు. అమ్మవారి దర్శనం అనంతరం విజయశాంతి మీడియాతో మాట్లాడారు.



2లో..

## సభకు సహకరించండి

- అఖిలపక్ష భేటీలో కేంద్రం రిక్వెస్ట్
- 'ఆపరేషన్ సిందూర్'పై చర్చకు సిద్ధమే
- నేటి నుంచి పార్లమెంట్ సమావేశాలు
- జేపీ నడ్డా అధ్యక్షతన మీటింగ్

6లో..



### పగటికలలు కనడం

## మానుకోవాలి!

### సీఎం రేవంత్ రెడ్డికి సూచించిన గండ్ర

హైదరాబాద్, సిటీ టైమ్స్

పది సంవత్సరాలు సీఎంగా ఉంటానని చెప్పడానికి రేవంత్ రెడ్డి ఎవరు? అని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మండిపడ్డారు. సీఎం రేవంత్ పగటికలలు కనడం మానుకోవాలని సూచించారు. యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషిస్తుందని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. ఏ మీటింగ్ అయినా కేసీఆర్, కేటీఆర్ పేరు ఎత్తకుండా రేవంత్ రెడ్డి మాట్లాడరు అని విమర్శించారు. రాష్ట్రంలో వర్షపాతంపై రివ్యూ చేశారా? అని గండ్ర ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో గండ్ర వెంకటరమణా రెడ్డి మీడియాతో మాట్లాడారు. 'రాష్ట్రంలో రైతులు యూరియా దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మతం ప్రేక్షకపాత్ర పోషిస్తుంది. భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లిలో ఎరువుల కోసం రైతులు రోడ్డు ఎక్కారు.

6లో..

## రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

- అమ్మవారిని అదే కోరుకున్న : మంత్రి వెంకటరెడ్డి
- లాల్‌దర్వాజ బోనాల ఉత్సవాలు
- సింహవాహిని అమ్మవారిని దర్శించుకున్న పొన్నం
- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పణ

6లో..



## పోలీసులపై ముల్తానీల దాడి

- వాహనాలు ధ్వంసం
- 11 మందికి గాయాలు
- ఇచ్చోడ మండలంలో ఘటన

5లో..





# గుండెపై చేయి వేసి 'జై తెలంగాణ' అనండి!

**-గుడ్ మార్నింగ్, గుడ్ ఈవెనింగ్ కాదు..**
**- అమ్మవారికి బోనం సమర్పించిన రాములమ్మ**
**- రాష్ట్రం నాశనం కోరుకునేవాళ్లకు వినాశనం తప్పదు**
**- బోరబండలో ఘనంగా ఆషాఢ బోనాలు**

**బోరబండ, సిటీ టైమ్స్**

హైదరాబాద్ నగరంలోని బోరబండలో ఆషాఢ బోనాలు ఘనంగా సాగుతున్నాయి. మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్ ఆధ్వర్యంలో వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి హాజరై.. అమ్మవారికి బోనం సమర్పించారు. అమ్మవారి దర్శనం అనంతరం విజయ శాంతి మీడియాతో మాట్లాడారు. తెలంగాణను దోచుకోవడానికి మరలా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ నాశనం కోరుకుంటున్న వారికి వినాశనం తప్పదని హెచ్చరించారు. 'తెలంగాణ వచ్చినప్పుడు రాష్ట్రం బంగారు బాతు. బంగారు బాతును విచ్ఛిన్నం చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నం చేస్తున్నాయి. రాష్ట్రంలోకి వచ్చి మనల్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న వారిని ఎదురించాలి. రాష్ట్రంలోకి వస్తున్న శక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. తెలంగాణను దోచుకోవడానికి మరలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. తెలంగాణ నాశనం కోరుకుంటున్న వారికి వినాశనం తప్పదు. గుడ్ మార్నింగ్, గుడ్ ఈవెనింగ్ కాదు.. పిడికిలి బిగించి గుండెపై చేయి వేసి జై తెలంగాణ అనండి. తెలంగాణ ప్రజల గుండెల్లోనే తెలంగాణ ఉంది, ఎవరు విచ్ఛిన్నం చేయలేరు. పేద ప్రజల పార్టీ కాంగ్రెస్ పార్టీ. త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఎన్నికలు ఎప్పుడూ జరిగినా కాంగ్రెస్ పార్టీదే విజయం. ఏ ఎన్నిక వచ్చినా బాబా ఫసీయుద్దీన్ కుటుంబం గెలవాలని కోరుకుంటున్నా'అని ఎమ్మెల్సీ విజయశాంతి చెప్పారు.





# బోనమెత్తిన పట్నం


**హైదరాబాద్, సిటీ టైమ్స్**

ఆషాఢ మాసంలో బోనాల పండుగను పురస్కరించుకుని ఆదివారం నగరంలోని మహాకాళి అమ్మవారి ఆలయాలకు భక్తులు, పలువురు రాజకీయ నాయకులు పోటెత్తారు. లాల్ దర్వాజలోని సింహవాహిని మహాకాళి ఆలయానికి వేలాది మంది భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. సంప్రదాయం ప్రకారం భక్తులు స్వామివారికి బోనం సమర్పించారు. కార్యక్రమం సజావుగా జరిగేందుకు ప్రభుత్వం భద్రతా చర్యలతో సహా విస్తృత ఏర్పాట్లు చేసింది. అంబర్ పేట, నింబోలిగడ్డలోని మహాకాళి ఆలయాల్లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పూజలు చేశారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చార్మినార్ లోని భాగ్య లక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దానసరి అనసూయ సీతక్క ఖిలా మైసమ్మ ఆలయంలో అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

బోనాల పండుగ సందర్భంగా మహిళలు వేప ఆకులు, పసుపు, కుంకుమలతో అలంకరించిన కొత్త మట్టి లేదా ఇత్తడి కుండలో పాలు, బెల్లంతో పాటు అన్నం వండుతారు. మహిళలు ఈ కుండలను తలపై పెట్టుకుని ఆలయాల్లో అమ్మవారికి గాజులు, చీరలతో సహా బోనం సమర్పిస్తారు. బోనాల పండుగను గోల్కొండ కోటలో, అంతకు ముందు సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహాకాళి ఆలయంలో లాల్ దర్వాజ సింహవాహిని ఆలయంలో జరుపుకుంటారు.లాల్ దర్వాజ సింహవాహిని మహంకాళి ఆలయానికి బోనాలు సమర్పించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. వీరికోసం ప్రత్యేకంగా క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. సింహవాహిని అమ్మవారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పట్టువస్త్రాలు, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ బోనం సమర్పించారు.









## సీఎం రేవంత్ రెడ్డితో హీరో దుల్కర్ సల్మాన్ భేటీ

తెలుగులో విపరీతమైన ఫాలోయింగ్ ఏర్పరచుకున్న మలయాళ హీరోల దుల్కర్ సల్మాన్. బ్యాక్ టూ బ్యాక్ బ్లాక్ బస్టర్ హిట్లు కొడుతూ టాలీవుడ్ స్టార్ హీరోల రేంజ్ లో మార్కెట్ క్రియేట్ చేసుకున్నారు. ప్రస్తుతం పలు తెలుగు చిత్రాల్లో నటిస్తున్న ఈ టాలెంటెడ్ హీరో, కేరళలో కంటే హైదరాబాద్ లోనే ఎక్కువగా కనిపిస్తున్నారు. తాజాగా ఆయన తెలంగాణ సీఎంతో భేటీ అవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆదివారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దుల్కర్ సల్మాన్ కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా సీఎంని కలిసి కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా దుల్కర్ ను రేవంత్ శాలువాతో సత్కరించారు. ఆయనతో పాటుగా సినీ నిర్మాతలు స్వప్న దత్, చెరుకూరీ సుధాకర్ కూడా సీఎంని మీట్ అయ్యారు. దుల్కర్, ఆయనతో సినిమాలు చేస్తున్న నిర్మాతలు ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రిని ఎందుకు కలిశారనేది ఫిలిం సర్కిల్స్ లో చర్చనీయాంశంగా మారింది.

# 4 రోజులు మస్త్ వానలు

## తెలుగు రాష్ట్రాల్లో సేమ్ వెదర్

**- పలు ప్రాంతాలకు హెచ్చరికలు జారీ**
**- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్**

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

తెలుగు రాష్ట్రాల్లో నైరుతి రుతుపవనాలు మళ్లీ చురుగ్గా మారుతున్నాయి. గత కొన్నిరోజులుగా మళ్లీ వర్షాలు కురుస్తున్నాయి. మరో మూడు నాలుగు రోజులు కూడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. మరోవైపు బంగాళాఖాతంలో ఈనెల 24వ తేదీ నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. ఈ ప్రభావంతో రాబోయే మూడు నాలుగు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. మరికొన్నిచోట్ల ఈదురుగాలులు కూడా వీచే ఛాన్స్ ఉంది. ఇవాళ( జూలై 20)అల్లూరి సీతారామరాజు,ఏలూరు,కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, సత్యసాయి,కడప,అన్నమయ్య,చిత్తూరు,తిరుపతి జిల్లాల్లో జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది.మిగతా జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటిమోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. తీర ప్రాంతాల్లోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

తెలంగాణలోనూ మరో మూడు నాలుగు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం తాజా బులెటిన్ ప్రకారం... భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. మరికొన్నిచోట్ల ఉరుములు, మెరుపులు, బలమైన ఉపరితల గాలులతో కూడిన వానలు పడొచ్చు.

జూలై 21 రాష్ట్రంలోని పలుచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు పడొచ్చు. అయితే మహబూబాబాద్, వరరంగల్, హన్మకొండ, సిద్ధిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి.ఇక నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జనగాం, భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. మరికొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడొచ్చని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇక హైదరాబాద్ నగరంలో ఇవాళ మోస్తారు వర్షం పడొచ్చు. కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడన వానలు పడే అవకాశం ఉంది. బలమైన ఈదురుగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.



## సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్‌పై దాడికి యత్నం

**సికింద్రాబాద్, సిటీ టైమ్స్**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్‌పై దుండగులు దాడికి యత్నించారు. మాణికేశ్వర్‌నగర్‌లో ఫలహారం బండి ఊరేగిస్తుండగా దాడి చేసేందుకు ప్రయత్నించారు. ఆయన ప్రయాణిస్తున్న వాహనంపై దాదాపు 20 మంది దాడియత్నం చేశారు. అద్దాలు దించాలంటూ కారును వెంబడించారు. అప్రమత్తమైన గన్‌మెన్‌లు వాహనాన్ని నేరుగా ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లాలని డ్రైవర్‌కు సూచించారు. ఈ ఘటనపై ఓయూ పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు.



# ఎంఐఎంతో దోస్తీ ఉన్న కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లను



**హైదరాబాద్, సిటీ టైమ్స్**

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి షాకింగ్ కామెంట్స్ చేశారు. ఎంఐఎంతో దోస్తీ ఉన్న కాంగ్రెస్ పార్టీలోకి తాను అస్సలు వెళ్లను తెలపారు. తాను ఏ పార్టీలో చేరను అని స్పష్టం చేశారు. బీజేపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉంటాను అని, ఎమ్మెల్యే పదవికీ బీజేపీ రాజీనామా చేయ్యమంటే చేస్తాను అని చెప్పారు. గోషామహల్‌లో ఉప ఎన్నిక వస్తే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని రాజాసింగ్ చెప్పుకొచ్చారు. ఆదివారం ఉదయం లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారిని ఎమ్మెల్యే రాజాసింగ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో చేరికపై క్లారిటీ ఇచ్చారు.

సింహవాహిని మహంకాళి అమ్మవారిని ఎమ్మెల్యే రాజాసింగ్ దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. తెలుగు ప్రజలకు బోనాల



శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాజాసింగ్ మీడియాతో మాట్లాడుతూ... 'అమ్మవారి దర్శనం అనంతరం ఓ మంత్రితో మాట్లాడా. మోడల్ గోశాల కట్టడానికి నా సహకారం కావాలని కోరారు. ఏ పార్టీలో ఉన్నా అందరి లక్ష్యం ఒకటే, ప్రజలకు మంచి చేయడం. సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయాన్ని వైభవంగా కడతామని గత ప్రభుత్వాలు రాజకీయం చేశాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా అమ్మవారి గుడిని వైభవంగా కట్టాలని కోరుతున్నా. తాగి ఆడే బోనాలని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బోనాల సంస్కృతి నాశనం చేయడానికి చాలా కాలంగా కుట్ర జరుగుతోంది' అని అన్నారు.

అలానే తన పార్టీ మార్పుపై కూడా ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. 'నేను ఏ పార్టీలోకి వెళ్లను. బీజేపీ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉంటాను. ఎమ్మెల్యే పదవికీ నన్ను బీజేపీ రాజీనామా చేయ్యమంటే చేస్తాను. గోషామహల్ అంటే భారతీయ జనతా పార్టీ అడ్డా. గోషామహల్‌లో ఉప ఎన్నిక వస్తే నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఎవరు పోటీ చేసినా నాకు ఎలాంటి బాధ లేదు' అని రాజాసింగ్ స్పష్టం చేశారు. కొంతకాలంగా పార్టీ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తిగా ఉన్న రాజా సింగ్.. జూన్ 30న బీజేపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

## కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం

# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు

**- బిఆర్ఎస్ నాయకులకు త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెబుతారు**

**- కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు**



**కుత్బుల్లాపూర్, సిటీటైమ్స్:**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృధి పనులను చూసి ఓర్వలేక లేని పోనీ ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులకు త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు ఉన్నాయని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్కాజ్గిరి నియోజకవర్గ ఇంచార్జి మైనంపల్లి హనుమంత్ రావుపై చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు, కార్పొరేషన్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు మైనంపల్లి హనుమంత్ రావుని ఆయన మోచేతి నీళ్లు తాగిన మీరు ఆయనని అనేంత స్థాయి మీకు లేదు తెలంగాణ ఉద్యమం చేసినపుడు మీ స్థాయి మరి ఇప్పుడు మీ వేల కోట్ల ఎలా? సంపాదించారు. అలాగే తెలంగాణ ఉద్యమ నాయకులకు మీరు చేసింది శూన్యం ? పదేళ్లు అధికారాన్ని అనుభవించి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి, వ్యక్తిగతంగా చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు కబ్జాలు చేసి కోట్ల రూపాయలు దండుకుని నేడు ధనబలంతో ఊగిపోతూ కాంగ్రెస్ నాయకుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సమాధానం కూడా అదే రీతిలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా సమాధానం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమార్ ముదిరాజ్, ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డాక్టర్ అవిజె జేమ్స్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జిహెచ్ఎంసి అధ్యక్షులు(132) బేకు శ్రీనివాస్, (130) సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, (131) ఎండి జాకీర్ , (127) పెరికె శివ, (129) సంతోష్ కుమార్ ముదిరాజ్, (125) ఎండి లాయక పాల్గొన్నారు.

# సింహపురి కాలనీ చెరువుని అభివృద్ధి చేయాలి

**- క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఆకుల సతీష్ డిమాండ్**



**దుండిగల్, సిటీటైమ్స్:**

దుండిగల్ మున్సిపాలిటీ, బౌరంపేట గ్రామం సింహపురి కాలనీ నందు 1.80 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బలిజవాని కుంటను అభివృద్ధి చేయాలని ఆకుల సతీష్ ఆధ్వర్యంలో స్థానిక కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఆదివారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించిన ఆకుల సతీష్ కాలనీవాసులు మాట్లాడుతూ.. వర్షం మురికి నీరు కలవడంతో బలిజవానికుంట నుండి రాంజీ కుంట వరకు నాలాను పూడ్చి కొందరు కాంపౌండ్ వాల్ కట్టుకోవడం వల్ల నీళ్లు నిలిచిపోవడం వల్ల దోమలకు ఆవాసం, భూగర్భ జలాలు కలుషితమవడం, చెరువు దగ్గర రోడ్లు డ్రైనేజ్ లైన్ సమస్యలు అధికమయ్యాయి అని, గత నాలుగు సంవత్సరాలుగా కాలనీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం జరగుతుందని ఆరోపించారు. ఆకుల సతీష్ ఆధ్వర్యంలో సింహపురి కాలనీ ప్రజలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించడమే కాకుండా సమస్యకు మూల కారణమైన ఇరిగేషన్ నాలాని తక్షణమే పునరుద్ధరించాలని, సర్వేనెంబర్ 450 నందు ప్రభుత్వ భూమి 3.20 ఎకరాల్లో చెరువు విస్తీర్ణం పోను మిగతా ప్రభుత్వ స్థలాన్ని సర్వే చేసి గుర్తించడమే కాకుండా చెరువు ఎఫ్ టి ఎల్ సరిహద్దులను ఏర్పాటు చేయాలని తెలిపారు. మిగిలిన ప్రభుత్వ స్థలంలో పార్క్ అభివృద్ధి చేయాలని, చెరువులో మురికి నీరు కలవకుండా డైవర్షన్ చేసి నాలాలో కలపడం వల్ల భూగర్భ జలాలు కలుషితం కాకపోవడమే కాకుండా దోమల సమస్యను కూడా పరిష్కరించవచ్చని అన్నారు. మిగిలిన రోడ్డు డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్, మల్కాజిగిరి ఆర్డిఓ ఇరిగేషన్ డిఈ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. స్పందించిన అధికారులు మంగళవారం పూర్తిస్థాయిలో పరిశీలించే సర్వే చేయడమే కాకుండా, నాలాల పునరుద్ధరణ చెరువు అభివృద్ధి, మురుగు నీరు డైవర్షన్ డ్రైనేజీ లైన్ రోడ్ల సమస్యలను పరిష్కరించడం ప్రయత్నిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు నాలుగు సంవత్సరాల నుంచి ప్రజల సమస్యను విన్నవించిన పరిష్కరించలేదని, ఇప్పుడు పరిష్కరించకుంటే అధికారుల కార్యాలయాలు కాలనీ ప్రజలతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, చందు,అశోక్ రెడ్డి రామ్ కుమార్, శ్రీనివాస్ (ప్రెస్), సత్యనారాయణ రెడ్డి రవీంద్ర, శేషు, శ్రీహరి ఇతర కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా గోపన్నపల్లి తండాలో బోనాల జాతర





**- శ్రీ ఈదమ్మ, పోచమ్మ తల్లులకు బోనాల సమర్పణ**

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**

శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపన్నపల్లి తండాలో ఆదివారం జరిగిన బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ దేవతలైన శ్రీ ఈదమ్మ, పోచమ్మ తల్లులకు మహిళలు సంప్రదాయ వేషధారణతో బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుంచే భక్తులు అమ్మవార్ల దర్శనార్థం ఆలయానికి తరలివచ్చారు. సాయంత్రం వరకు ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. గ్రామస్తులు బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా ఆలయానికి వచ్చారు. "జై జై తల్లీ" నినాదాలతో గ్రామం మార్మోగింది. పోతురాజుల ఆటలు, డప్పులు, మేళతాళాల మోగింపుతో పల్లె పండుగ వాతావరణం నెలకొంది. ఆలయాన్ని పూలతోరణాలు, రంగవాళ్లు, దీపాలతో అద్భుతంగా అలంకరించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ ఈదమ్మ పోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# దేవునిగుట్టపై ఘనంగా శ్రీ పోచమ్మ తల్లికి బోనాలు

**- పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు**

**శేరిలింగంపల్లి ,సిటీటైమ్స్:**

గోపన్‌పల్లి గ్రామంలోని దేవునిగుట్టపై వెలిసిన శ్రీ పోచమ్మ ఆలయంలో బోనాల ఉత్సవాలు ఆదివారం రోజు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయమే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేక కార్యక్రమం నిర్వహించిన అనంతరం అమ్మవారిని శోభాయమానంగా అలంకరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సంప్రదాయ దుస్తుల్లో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రసాద వితరణ, ఉయ్యాల సేవ, ఘట ఊరేగింపు కార్యక్రమాలు భక్తుల ఉత్సాహంతో నిర్వహించార. ఈ బోనాల జాతరలో గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రవీంద్ర ప్రసాద్ దూబే, కోశాధికారి కె నరసింహ, ప్రధాన కార్యదర్శి ఇ అనిల్, సభ్యులు రాజేందర్, పోచయ్య, సత్యనారాయణ తదితరులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.







## ఆషాడమాస బోనాలు ఉత్సవాలలో అమ్మవారిని

# దర్శించుకున్న జిల్లా గణేష్ నేత

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**

శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల ఎల్లమ్మ, పోచమ్మ, మహంకాలమ్మ, మరెమ్మ, నాగమ్మ దేవాలయాల్లో నిర్వహించిన ఆషాధ మాస బోనాల పండుగ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు అమ్మవారి దర్శనం చేసుకొన్నారు సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు మన అందరిపై ఉండాలని అందరూ సుఖసంతోషాలతో ఆనందంగా ఉండే విధంగా అమ్మవారి చల్లని చూపు మన అందరి పైన ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహేష్, సంగమేష్, రవీందర్, యాదగిరి శ్రీను, జనార్దన్, మల్లేష్, నాగరాజు, రవి వెంకటకృష్ణ రాజు నరేష్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు

# ప్రజలందరిపై ఉండాలి



**- బోనాల ప్రత్యేక పూజలు చేసిన కోలన్ గోపాల్ రెడ్డి**

**నిజాంపేట్, సిటీటైమ్స్:**

బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం నిజాంపేట్ గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు,నాయకులతో కలసి నిజాంపేట్ గ్రామంలో గల కనకదుర్గ అమ్మవారు,పోచమ్మ,చెర్ల ఎల్లమ్మ తల్లి,నల్ల పోచమ్మ, మైసమ్మ ఆలయం,ఎల్లమ్మ తల్లి ఆలయం,మంద పోచమ్మ గుడి వంటి పలు అమ్మవార్ల ఆలయాలలో కొలన్ గోపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు ఎల్లపుడూ సుఖఃసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ గ్రామ పెద్దలు కోలన్ లీడర్ నరసింహ రెడ్డి, శెనిగల సాయిలు యాదవ్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు నాగరాజ్ యాదవ్, రాజమోహన్ రెడ్డి, బైండ్ల నగేష్, సుబ్బారెడ్డి, సుదర్శన్ రెడ్డి, యువ నాయకులు తలారి సాయి ముదిరాజ్, కోలన్ రిషికేశ్ రెడ్డి, 12వ డివిజన్ సీనియర్ నాయకులు, ఆయా అమ్మవారి ఆలయాల కమిటీ సభ్యులు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వినూత్నంగా శ్రీరాంనగర్ లో బోనాల పండుగ సంబరాలు



**వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్ధ్య కార్మికులకు సన్మానం**

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**

శ్రీరాంనగర్ కాలనీ ఎ బ్లాక్ నందు ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా శ్రీరాంనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోనాలు పండుగ ఘనంగా నిర్వహించారు. కాలనీ వాసులు పెద్దలు, మహిళలు, పిల్లలు కాలనీలో వున్నా కనకదుర్గ అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించి ముక్కులు తీర్చుకున్నారు. అసోసియేషన్ తరపున కాలనీ అధ్యక్షులు కె శివకుమార్, టివి రమణ, విజయకుమార్ రెడ్డి, ఎం ప్రసాద్ రావు, డాక్టర్ మల్లేష్, కె శ్రీనివాస్, పాత్రుడు, నర్సింహారెడ్డి, పాల్గొని పారిశుధ్య కార్మికులకు , వారి ఇంచార్జి వేణులని సన్మానించి, మగవారికి గిఫ్ట్స్, పారిశుధ్య సిబ్బంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కనక దుర్గ అమ్మవారి గుడి నిర్వాహకులకు బోనాల పండుగ కోసం ఆర్థిక సహాయం చేసి గుడిలో వారిని సన్మానించారు.



## 'కశాఘాతం' అంటే కొరడాదెబ్బ

'కశాఘాతం' అంటే కొరడాదెబ్బ. జాతీయాలు నానుడులు లోకోక్తులు సూక్తులు- ధ్వనిరీత్యా చాలామటుకు మనసుపై కశాఘాతాలే! ఉదాహరణకు 'కయ్యానికి కాలుదువ్వే గుర్రానికి బండిలాగే సహనం ఉండదు- బండి నడిపే గుర్రానికి కాలుదువ్వే సమయం ఉండదు' అని సామెత! ఇది చిన్న వాక్యం కాదు- గొప్ప వ్యాఖ్యానం. మనిషి సోమరితనంపై తీవ్ర కశాఘాతం. బద్ధకం అలసత్వం క్రియారాహిత్యం... అంతెందుకు ఒళ్లొంగకపోవడానికి చెందిన లక్షణాలన్నీ సోమరితనం పాదులోవే. 'అది కలియుగ లక్షణం' అంది భాగవతం. 'అలసులు మందబుద్ధియుతులు... సుకర్మలు ఎయ్యవి చేయజాలరీ కలియుగమందు మానవులు-' అని ఏనాడో చెప్పింది. అయితే మనిషి తెలివైనవాడు. అలసత్వానికి విశ్రాంతి అనే ముసుగు తొడగడం నేర్చినవాడు. ఆత్మవంచనకు వెనుకాడనివాడు. భారవి అంతటి మహాకవి తన కిరాతార్జునీయంలో ఏం చెప్పాడు?... 'సహసా విదధీత నక్రియామ్...' ఏ పనినీ తొందరపడి చేయరాదన్నాడు- అంటూ వక్రభాష్యం చెప్పగలడు. అందుకే మనిషి ఆలోచనల స్థాయిలోనే అలసిపోతాడు.

పనిభారం ఎక్కువై అలసిపోతున్నామా- లేక చేయాల్సిన పనుల గురించిన ఆలోచనల బరువుతో కుదేలవుతున్నామా... అనేది మనమంతా నిజాయతీగా బేరీజు వేసుకోవాలి. రెండోదే నిజమైతే- పని ప్రారంభించకముందే వెనుకడుగు వేస్తున్నట్లు లెక్క. అలాంటివారిని 'విఘ్న ఆయాస సంత్రస్తులు' అన్నాడు భర్తృహరి. రాబోయే ఆటంకాలను ముందే ఊహించుకుని పని మానుకునేవారని అర్థం. అడ్డంకుల గురించి ఆలోచించకుండా ముందుకు సాగిపోవడం 'ప్రజ్ఞానిధుల' లక్షణం అన్నాడాయన. మనిషికి పని రాకపోవడం వేరు- మనిషి పనికిరాకపోవడం వేరు. అసలంటూ ఆరంభిస్తేనే పనితనం అలవడుతుంది. విజయం దక్కుతుంది. గెలవాలంటే ఎన్నో మార్గాలుంటాయి. సమస్య ఎక్కడొస్తుందంటే, పనిని ప్రారంభిస్తే తప్ప- అవేవీ కంటిముందు కనపడవు. అవన్నీ మనకు తెలియవా.. అంటే- శ్రీశ్రీ చెప్పినట్లు 'అందరికీ అన్నీ తెలుసు అదే మన గొప్ప అజ్ఞానం'. మనసు రాకపోవడం- అసలు కారణం. మనసు ఎంత చిత్రమైనదంటే- బుద్ధిపుడితే దారిని చూపిస్తుంది, లేకుంటే సాకును సూచిస్తుంది. కాబట్టి మనసును పనికొచ్చేలా చేసుకోవడమే మనిషి కర్తవ్యం.

పూర్వం స్పానిష్ దళాలు సముద్రంలోని దీవులను ఆక్రమించాలనుకున్నప్పుడు- తమను అక్కడికి చేర్చిన పడవలను వెంటనే కాల్చి బూడిద చేసేవి. ఇక ముందుకు పోవడం తప్ప వేరే దారిలేకుండా చేసుకునేవి. అంటే విఘ్న ఆయాస సంత్రస్తులుగా మిగిలిపోయే అవకాశం ఉండదు. పోరే శరణ్యం- రేవో, చావో వేరే విషయం! పనికి వెనుకాడేవారికి ఇదే బ్రహ్మసూత్రం. అప్పుడు అంతర్గత ఇంధనం అగ్నిగా మారుతుంది. 'ఊరక అనలము(అగ్నిని) దాచుకొన్న ఫలమా? క్రతుయోగ్యము (సద్వినియోగం) కావలెంజుమీ' అని కల్పవృక్షంలో రాముడి గురించి విశ్వామిత్రుడు చెప్పిన మాట అందరి పట్లా నిజమవుతుంది. ఫలం దక్కుతుంది. ఇక సాకులు వెతికే మనసుకు ఎలా నచ్చచెప్పాలో- అస్సాంలోని కలియాబోర్ గ్రామానికి చెందిన రాకేశ్ బనిక్ ప్రత్యక్షంగా బోధించాడు. సైకిల్‌పై పదివేల కిలోమీటర్లు ప్రయాణించి ఏడు దేశాలు చుట్టేశాడాయన. 'ఓల్గా టు బ్రహ్మపుత్ర సైక్లోథాన్-25' పేరిట రష్యాలో మొదలైన ఆయన సాహసయాత్ర ఇటీవలే గమ్యం చేరింది. ఇందులో విశేషం ఏముందంటారా... ఆయనకో కాలు లేదు మరి! ఆ లేకపోవడం ఆయనను ఏవిధంగానూ కుంగదీయలేదు. కాళ్లూ చేతులు బాగున్నవారికి ఇదో పాఠం అవునా కాదా?

# అడుగడుగునా తోడుగా!



పుస్తకం మంచి మిత్రుడు. జీవిత మార్గదర్శి. పుస్తక పఠనంతో విజ్ఞానం, వెలకట్టలేని మానసిక ఆనందం సొంతమవుతాయి. కొత్త విషయాలపై మక్కువ పెరుగుతుంది. గ్రంథాలయ సందర్శన ద్వారా విద్యార్థుల్లో వివిధ విషయాలపై అవగాహన వస్తుంది. అది జీవిత పయనంలో ప్రతి అడుగులోనూ తోడ్పడుతుంది. అందుకే చిన్నారులను పుస్తక పఠనం దిశగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

ప్రస్తుత కాలంలో విద్యార్థులు ఇంటర్నెట్, టెలివిజన్, మొబైల్ వంటి ఉపకరణాల విషవలయంలో చిక్కుకుపోతున్నారు. పుస్తకాలు చదవడం, రాయడం, మననం చేసుకోవడం వంటి మంచి అలవాట్లను పూర్తిగా మరచిపోతున్నారు. పుస్తకాలు, పత్రికలు చదవడం వల్ల విషయ అవగాహన, భాషా పటిమ, విమర్శనాత్మక ఆలోచనా శక్తి పెరుగుతాయి. తద్వారా విద్యార్థి తన అకడమిక్ ప్రస్థానంలో మరింత పురోగతి సాధించే అవకాశాలు అధికమవుతాయి. బాల్యం నుంచే పుస్తక పఠనం వల్ల మేధో ప్రపంచం విస్తృతమవుతుంది. వ్యక్తిత్వం వృద్ధి చెందుతుంది. సమస్యా పరిష్కార నైపుణ్యాలు అలవడతాయి. సామాజిక, కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఇనుమడిస్తాయి. ఫలితంగా అర్థవంతమైన చర్చలు చేయడం, ఇతరులను మెప్పించడం, నొప్పించకుండా మాట్లాడటం, అవతలి వ్యక్తుల సంభాషణల్లోని ఆంతర్యాన్ని గ్రహించడం తేలికవుతుంది. ఎంత పెద్ద విషయమైనా క్లుప్తీకరించి వివరించడం వంటి ప్రత్యేక నైపుణ్యాలు ఒంటపడతాయి. విద్యార్థి దశ నుంచే పుస్తకాలు చదవడాన్ని ప్రోత్సహిస్తే అభ్యసన సామర్థ్యాలు, జీవన నైపుణ్యాలను అందిపుచ్చుకోవడం తేలికవుతుంది. ఇది విద్యార్థులను మంచి ఆలోచనాపరులుగా తీర్చిదిద్దుతుంది. ఏకాగ్రత పెరిగి, చదివిన విషయాన్ని గుర్తుంచుకునే శక్తి పుంజుకుంటుంది. కొత్తగా ఆలోచించడం, సరైన అవగాహనను అలవరచుకోవడం, ఇతరులను ప్రేమించడం, తగిన సమయంలో చక్కటి నిర్ణయం తీసుకోవడం వంటి విశేష నైపుణ్యాలు సమకూరతాయి. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి, ప్రశాంతంగా ఆలోచించుకోవడానికి అవసరమైన శక్తి సామర్థ్యాల్ని పుస్తక పఠనం పరోక్షంగా అందిస్తుంది.

### నూతన విద్యావిధానంలో...

బాలల్లో పఠనాసక్తిని బలోపేతం చేయడానికి, చదివించడం ద్వారా భాషా ప్రతిభను పెంపొందించడానికి, అభ్యసన సామర్థ్యాలను పెంచడానికి నూతన విద్యా విధానం-2020 కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ప్రతి పాఠశాలలో లైబ్రరీల ఏర్పాటుకు ప్రాధాన్యమిచ్చారు. క్లిష్టమైన విషయాలను ఆకళింపు చేసుకోవడం ద్వారా పిల్లలు తమ అభ్యసన సామర్థ్యాలను మెరుగు పరచుకోవడానికి వీలు చిక్కుతుందని అందుకు పుస్తక పఠనం దోహదపడుతుందని గుర్తించారు. అందుకోసం 2022లో ఎన్‌సీఈఆర్‌టీ రీడింగ్ క్యాంపెయిన్ పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. 2025 నాటికి ఫౌండేషనల్ లిటరసీని పటిష్ఠం చేయడం ద్వారా స్థానిక, మాతృభాషల్లో ప్రత్యేకమైన రీడింగ్ సామగ్రిని సమకూర్చి, బాలల్లో పఠనాసక్తిని, లైబ్రరీల పట్ల ఆసక్తిని పెంపొందించడం కార్యక్రమ ముఖ్య భూమికగా నిర్దేశించింది. ఈ కార్యక్రమాన్ని అన్ని రాష్ట్రాల్లో ప్రత్యేకంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులను కొంత వరకు పుస్తక పఠనం వైపు మళ్లించారు. చాలా చోట్ల పాఠశాల గ్రంథాలయాలకు కొత్త పుస్తకాలతో సరికొత్త కాంతులను తెచ్చారు. పిల్లలు చదవడానికి అనువైన వయసు, తరగతి, భాష వంటి విషయాలను పరిగణనలోకి తీసుకుని సరిపడినన్ని పుస్తకాలు సమకూర్చారు. ఆన్‌లైన్ ద్వారా సైతం చదవడానికి తగిన పుస్తకాలను అందుబాటులో తెచ్చారు. పాఠశాల లైబ్రరీల్లో ఎక్కువ మొత్తంలో పుస్తకాలను అందుబాటులోకి తెచ్చేందుకు అదనపు నిధులను అందించారు. ఆన్‌లైన్‌లో సైతం తగిన వనరులను అందుబాటులోకి తేవాలని ఎన్‌సీఈఆర్‌టీ సూచించింది. పుస్తక పఠనంతోపాటు, సంబంధిత చర్చల ద్వారా పిల్లలకు సంభాషణ నైపుణ్యాల్ని అలవరచడం, ఆలోచనలను పంచుకునేలా వారిని ప్రోత్సహించాలని చెప్పింది. పుస్తకాలు చదివే సంస్కృతిని పెంపొందించడాన్ని ప్రధాన ప్రణాళికగా రూపొందించి, శాశ్వత రీతిన కొనసాగించాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర విద్యాశాఖ దిశానిర్దేశం చేసింది. పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు ముమ్మర ప్రణాళికలు చేపట్టడంతో చాలా పుస్తకాలు అందుబాటులోకి వచ్చాయి. అయితే, ప్రత్యేకంగా లైబ్రరీ పీరియడ్‌ను కేటాయించినా- విద్యార్థులు నిరంతరం సిలబస్ ఆధారిత విషయాలపైనే నిమగ్నం కావాల్సి వస్తుండటంతో గ్రంథాలయాల వినియోగం అంతంతగానే ఉంది. రోజువారీ సిలబస్, హోంవర్క్, ప్రాజెక్ట్ పనుల ఒత్తిడిలో విద్యార్థులు లైబ్రరీని వాడుకునే పరిస్థితులు పెద్దగా మెరుగుపడలేదు. పుస్తకాల పంపిణీ జరిగినా ఇంటికి తీసుకెళ్లి చదువుకునే స్వేచ్ఛ కొరవడింది. పుస్తకాలకు పాఠశాల యాజమాన్యాలనే జవాబుదారీ చేయడం కూడా సమస్యగా మారినట్లు తెలుస్తోంది.

### తక్షణ చర్యలు అనివార్యం

పుస్తక పఠన ఉద్యమం నిరంతరం కొనసాగితే ప్రస్తుతం అభ్యసన లేమితో ఇబ్బంది పడుతున్న సుమారు 35 శాతం విద్యార్థులకు చదువు సులభతరమవుతుంది. ఇదే దిశలో సేవ్ ది చిల్డ్రన్ సంస్థ చేపట్టిన పాఠశాల స్థాయి రీడింగ్ బడ్డీస్, కమ్యూనిటీ రీడింగ్ బడ్డీస్ వంటి వాటిని ప్రోత్సహించాలి. పెద్ద తరగతుల పిల్లలు, చిన్న తరగతుల చిన్నారులు జట్లుగా ఏర్పడి చదివితే మేలు.

## షమి దేశవాళీ బాట

కోల్‌కతా: ఎన్నో ఏళ్ల పాటు టీమ్ఇండియా ప్రధాన పేసర్లలో ఒకడిగా ఉన్న మహ్మద్ షమి.. ఇప్పుడు జాతీయ జట్టుకు దూరంగా ఉన్నాడు. వయసు పెరగడం, ఫిట్‌నెస్ సమస్యలు తలెత్తడం, ఫామ్ కూడా అంత బాగా లేకపోవడమే ఇందుక్కారణం. 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత గాయం కారణంగా షమి ఏడాదికి పైగా ఆటకు దూరమయ్యాడు. నిరుడు పునరాగమనం చేసినప్పటికీ.. మునుపటిలా సత్తా చాటలేకపోయాడు. దీనికి తోడు ఫిట్‌నెస్ సమస్యలు పూర్తిగా సమసిపోకపోవడంతో షమిని ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక చేయలేదు. ప్రస్తుత ఇంగ్లాండ్ సిరీస్‌కూ అతను జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ తరఫున ఘోరంగా విఫలమైన అతను నెల రోజులకు పైగా మైదానంలోకే రాలేదు. ఇప్పుడు తిరిగి దేశవాళీల్లో ఆడబోతున్న షమి.. అక్కడ సత్తా చాటి టీమ్ఇండియాలోకి పునరాగమనం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. రాబోయే దేశవాళీ సీజన్ కోసం బెంగాల్ జట్టు ప్రకటించిన 50 మంది ప్రాబబుల్స్‌లో షమికి చోటు దక్కింది. తాను బెంగాల్ జట్టుకు అందుబాటులో ఉంటానని షమి ఇచ్చిన సమాచారం మేరకే అతణ్ని ప్రాబబుల్స్‌లో చేర్చినట్లు సమాచారం. ప్రస్తుతం టెస్టు జట్టులో సభ్యులైన ఆకాశ్ దీప్, అభిమన్యు ఈశ్వరన్ కూడా ఈ ప్రాబబుల్స్‌లో ఉన్నారు.



## వారికీ ఫ్యామిలీలు ఉంటాయి.. ముగ్గురు ప్రధాన కోచ్‌లు ఉంటే తప్పేంటి?: హర్భజన్



భారత క్రికెట్ జట్టుకు ప్రధాన కోచ్‌గా వచ్చినప్పటి నుంచి గౌతమ్ గంభీర్‌కు సుదీర్ఘ ఫార్మాట్‌లో పెద్దగా కలిసిరావడం లేదు. న్యూజిలాండ్, ఆసీస్‌తో జరిగిన సిరీసుల్లో టీమఇండియా ఓడిపోయింది. ఇప్పుడు ఇంగ్లాండ్ పర్యటనలోనూ భారత్ పోరాడుతున్నా సిరీస్‌లో వెనుకబడిపోయింది. ఈ క్రమంలో భారత జట్టుకు వేర్వేరుగా కోచ్‌లు అవసరమని మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ వ్యాఖ్యానించాడు. ఈ విషయంపై బీసీసీఐ ఆలోచన చేయాలని సూచించాడు.

"పరిమిత ఓవర్ల క్రికెట్, టెస్టు ఫార్మాట్‌కు వేర్వేరుగా కోచ్‌లు ఉండే బాగుంటుంది. అందులో తప్పేమీ లేదు. ఫార్మాట్లకు వేర్వేరుగా కోచ్‌లు ఉంటే.. మంచి ఆప్షన్ అవుతుంది. ప్రతి ఒక్కరిపై వర్క్‌లోడ్ తగ్గుతుంది. కోచ్‌లకూ ఇది వర్తిస్తుంది. మూడు ఫార్మాట్లలో జట్టు ఆడుతున్నప్పుడు కోచ్ కూడా అలసిపోయే అవకాశాలు ఉంటాయి. ఒక్కో సిరీస్ సన్నద్ధతకు వారికీ సమయం కావాలి. ఆస్ట్రేలియాతో ఐదు టెస్టులు, ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టులు.. ఇలా భారీ సిరీస్‌ల మధ్య మళ్లీ వన్డే, టీ20 మ్యాచ్‌లు వస్తుంటాయి. అప్పుడు టెస్టులతోపాటు పరిమిత ఓవర్ల క్రికెట్ సిరీస్‌లకూ జట్టును సన్నద్ధం చేయాల్సిన బాధ్యత కోచ్‌పై ఉంటుంది. ఇది అతడిపై ఒత్తిడి తీసుకొచ్చే అంశమే. దీనిపై దృష్టిసారించాలి. అతడికీ కుటుంబ బాధ్యతలు ఉంటాయి. సంవత్సరమంతా బిజీగా ఉండి.. ఫ్యామిలీని వదిలి ప్రయాణాలు చేయడం కష్టమే. అందుకే, భిన్న ఫార్మాట్లకు వేర్వేరుగా కోచ్‌లు ఉండాలని బలంగా చెబుతా" అని హర్భజన్ సింగ్ అన్నాడు.

### అశ్విన్‌పై నాకెందుకు ఈర్ష్య..

అశ్విన్‌పై తాను ఈర్ష్యగా ఉంటానన్న ప్రచారంపై హర్భజన్ సింగ్ స్పందించాడు. ఇదే విషయాన్ని అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్ వేదికగా జరిగిన చర్చా కార్యక్రమంలో హర్భజన్‌ను అడిగాడు. దానికి భజ్జీ సమాధానం ఇస్తూ.. "నువ్వు అలా భావిస్తున్నావా? ఇవాళ మనమిద్దరం ఇలా కూర్చుని చాలా విషయాలు మాట్లాడుకుంటున్నాం. నేను అలాంటి వ్యక్తినని అనుకుంటున్నావా?" అని అడిగాడు.

## సెమీస్ చేరువలో హంపి

ఫిడే మహిళల చెస్ ప్రపంచకప్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి సెమీఫైనల్‌కు చేరువైంది. శనివారం క్వార్టర్‌ఫైనల్ తొలి గేమ్‌లో ఆమె.. చైనాకు చెందిన యుక్సిన్ సాంగ్‌పై విజయం సాధించింది. నల్లపావులతో ఆడిన ప్రత్యర్థిపై హంపి మొదటి నుంచి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. హంపి 53 ఎత్తుల్లో గేమ్‌ను ముగించింది. రెండో గేమ్‌ను కనీసం డ్రాగా ముగించినా ఆమె సెమీఫైనల్లోకి ప్రవేశిస్తుంది. ఇద్దరు భారత క్రీడాకారిణులు ద్రోణవల్లి హారిక, దివ్య దేశ్‌ముఖ్ మధ్య జరిగిన క్వార్టర్స్ తొలి గేమ్ 31 ఎత్తుల్లో డ్రాగా ముగిసింది. మరో భారత అమ్మాయి వైశాలి కూడా తన గేమ్‌ను డ్రాగా ముగించింది. మహిళల మాజీ ప్రపంచ ఛాంపియన్ జోంగ్యీ తాన్ (చైనా)ను ఆమె 73 ఎత్తుల్లో నిలువరించింది. టాప్ సీడ్ టింజీ లీ (చైనా) విజయాన్నందుకుంది. నల్లపావులతో ఆడిన ఆమె.. జార్జియాకు చెందిన నన జాగ్నిజెను ఓడించింది.

## నేను మే 11నే ఆడేదిలేదని చెప్పా

వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీలో భారత్ - పాకిస్థాన్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ రద్దు అయింది. టీమ్ఇండియా మాజీ క్రికెటర్లు ఈ మ్యాచ్‌లో ఆడేందుకు విముఖత చూపడమే కారణమంటూ డబ్ల్యూసీఎల్ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఎవరూ ఎడ్జ్‌బాస్టన్ స్టేడియం వద్దకు రావొద్దని సూచించారు. టికెట్ సొమ్మును మొత్తం రీఫండ్ చేస్తామని స్పష్టం చేశారు. తాను పాక్‌తో ఆడనని మే 11నే చెప్పానని శిఖర్ ధావన్ పోస్టు చేసిన కొద్దిసేపటికే డబ్ల్యూసీఎల్ నిర్వాహకులు ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

యువరాజ్ సింగ్ నాయకత్వంలో టీమ్ఇండియా ఛాంపియన్స్ టోర్నీ బరిలోకి దిగింది. తొలి మ్యాచ్ పాకిస్థాన్ ఛాంపియన్స్‌తో కావడం గమనార్హం. అయితే, ఈ మ్యాచ్‌లో తాను ఆడేది లేదని.. సదరు విషయాన్ని డబ్ల్యూసీఎల్ ఆర్గనైజర్లకు ఇప్పటికే చెప్పినట్లు శిఖర్ ధావన్ వెల్లడించాడు. మే 11నే లీగ్ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లినట్లు మెయిల్ స్క్రీన్‌షాట్‌లను ధావన్ పంచుకున్నాడు. "ఈ లీగ్‌లో పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడకూడదని మే 11నే నిర్ణయం తీసుకున్నా. ఇప్పటికీ అదే నిర్ణయానికి కట్టుబడి ఉన్నా. నాకు నా దేశమే ముఖ్యం. దేశం కంటే ఏదీ ఎక్కువ కాదు. జై హింద్" అని మెయిల్ స్క్రీన్‌షాట్‌ను ధావన్ పోస్టు చేశాడు.







# బోనాలు తెలంగాణ సాంస్కృతిక మహోత్సవం

- ఇది మన ఐక్యత, మన నమ్మకాలకు ప్రతిబింబం
- శాంతియుతంగా పండుగలు జరిగేలా అన్ని ఏర్పాట్లు
- ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**

బోనాలు తెలంగాణ సాంస్కృతిక మహోత్సవమని, ఇది మన ఐక్యత, మన నమ్మకాలకు ప్రతిబింబమని శాంతియుతంగా పండుగలు జరిగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ప్రభుత్వం తీసుకుందని ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం అంతటా బోనాల పండుగ భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఆలయాలు తెల్లవారితేనే భక్తులతో కిటకిటలాడాయి. డప్పుల మ్రోగింపు, పోతురాజుల ఉత్సాహంతో వీధులు సందడిగా మారాయి. గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, చందానగర్, మియాపూర్, హాఫీజ్ పేట్, ఆల్విన్ కాలనీ, హైదర్‌నగర్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి డివిజన్లలో అమ్మవారి దర్శనార్థం భారీగా భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆడపడుచులు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు సమర్పిస్తూ అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. కుటుంబ సమేతంగా ఆలయాల వద్దకు చేరి తలంబ్రాలు, తీర్థప్రసాదాలతో పూజలు చేశారు. శేరిలింగంపల్లి పొలిటికల్ జోన్ మొత్తం రంగురంగుల ఊరేగింపులతో వెలిగిపోయింది. పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పలు ప్రాంతాల్లోని ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేసి



ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. దేవాలయాల అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తున్నాం. భక్తులకు మరింత సౌకర్యంగా ఉండేలా పటిష్ట చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. ఉత్సవాల నేపథ్యంలో పోలీస్, జిహెచ్ఎంసీ, ఆలయ కమిటీల సమన్వయంతో ట్రాఫిక్, భద్రత, పరిశుభ్రత అంశాల్లో చక్కటి ఏర్పాట్లు కనిపించాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ఉత్సవాలు శాంతియుతంగా ముగియడం హర్షణీయమని స్థానికులు తెలిపారు.



# తీన్మార్ మల్లన్నను కలిసిన బీసీ కులాల ఐక్యవేదిక కన్వీన గౌనికాడి రాములు యాదవ్

**కొత్తకోట సిటీ టైమ్స్ జూలై 20:**

మేడిపల్లి లోని క్యూ న్యూస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను దేవరకద్ర నియోజకవర్గం బిసి కులాల ఐక్యవేదిక కన్వీనర్ గౌనికాడి రాములు యాదవ్ మార్యద పూర్వకంగా గత కొద్ది రోజుల క్రితం తీన్మార్ మల్లన్నఆఫీస్ పై దాడి జరపి ఫర్నిచర్ ధ్వంసం చేసి మల్లన్న పై హత్య యత్నం చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. బీసీ కులాల ఐక్యత ను ఓర్వాలేకనే అగ్రకుల పార్టీల నాయకులు బీసీ నేతలను భయబ్రాంతులకు గురిచేస్తూ ఇలాంటి దాడులు చేస్తున్నారని దాడులకు బీసీలు భయపడే ప్రసక్తే లేదన్నారు. రాజకీయ శక్తిగా ఎదుగుతామన్నారు నూటికి తొంబై శాతం బీసీ ఓట్లతో గెలిచి బీసీలను విడగొట్టాలని చూస్తున్నారని బీసీలపై దాడులు చేసిన ప్రోత్సహించిన వారికి తగిన గుణపాఠం చెప్తామన్నారు.



# శ్రీకృష్ణ భగవానుడికి మాత్రమే ఊరేగింపు చేయాలి

## త్రైత సిద్ధాంత భగవద్గీత కృష్ణాష్టమి ఊరేగింపు విశిష్టత పై ప్రచారం

**కొత్తకోట సిటీ టైమ్స్ జూలై 20:**

త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ఆదివారం రోజున త్రైతసిద్ధాంత ప్రబోధసేవాసమితి ఇందూజ్ఞానవేదిక కొత్తకోట పెబ్బేరు కమిటీ" ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా, కొత్తకోట మండల కేంద్రం లోని రాఘవేంద్ర కాలనీ లో త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ఇందూ ధర్మ ప్రచారము నిర్వహించడం జరిగినది. శ్రీకృష్ణ భగవానుడి కి మాత్రమే ఊరేగింపు చేయాలి:* దేవుడే అవతరించి ఒక మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాము... అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు, ఆయనను మాత్రమే అందరూ దైవం గా గుర్తించాలి అని ఊరిలోని వారందరికీ ఎరుక పరచుటకు ఈ ఊరు ఎరిగింపు (ఊరేగింపు) కార్యక్రమం చేయడం జరుగుతుంది అని, పూర్వం శ్రీ కృష్ణాష్టమి 11 రోజుల పాటు చేసేవారు చివరిగా చవితి రోజున ఊరేగింపు చేసి ముగించేవారు. అని ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు. శ్రీ కృష్ణ పరమాత్మ ఊరేగింపు చేసిన గ్రామంలో ప్రకృతి వైపరీత్యాలు, రోగ బాధలు ప్రజలకు ఉండవు అని పూర్వం పెద్దలనెడివారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన ఈవేదిక కొత్తకోట కమిటీ, పెబ్బేరు కమిటీ అధ్యక్షులు, సభ్యులు విజయ భాస్కర్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , పురుషోత్తం, మాసన్న వేణుగోపాల్ , బాలకృష్ణ, శివ, తిరుమలేశు, భాస్కర్ రెడ్డి, ముజా ఫర్ ఖాన్, జాంగీర్ , అనిత , శాంత, శైలజ, జ్యోతి, శంకరమ్మ , ప్రమీల, మంజుల, లు పాల్గొన్నారు.





# అమ్మవారి దీవెనలు ఉంటే అన్ని సమకూరుతాయి





- అమ్మవారికి నైవేద్యం సమర్పించే వేడుక బోనాల పండుగ
- శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్
- అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా సుఖంగా జీవించాలి
- గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**

అమ్మవారి దీవెనలు ఉంటే అన్ని సమకూరుతాయని, అమ్మవారికి నైవేద్యం సమర్పించే వేడుక బోనాల పండుగ అని శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ తెలిపారు. తెలంగాణలో ప్రత్యేకంగా నిర్వహించే ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా ఆదివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని బస్తీలు, కాలనీల్లో గల అమ్మవారి దేవాలయాల్లో నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాల్లో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి గంగాధర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ ని కార్పొరేటర్ వి గంగాధర్ రెడ్డిలని ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ గ్రామ దేవతలైన పోచమ్మ, ఎల్లమ్మ ,మైసమ్మ, పెద్దమ్మ,ఎల్లమ్మ తల్లుల దీవెనలతో ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి చీడ పీడల నుంచి మమ్మల్ని కాపాడు తల్లి అంటూ భక్తులు గ్రామ దేవతను మొక్కుకుంటూ ఘనంగా నిర్వహించే వేడుక బోనాలు అని అన్నారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరికి అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆషాడ మాసంలో బోనాల పండుగను తెలంగాణ ప్రజలు ఎంతో భక్తితో నిర్వహిస్తారని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ఒక ప్రతీక అని, అమ్మవారి దీవెనల కోసం బోనమెత్తే ప్రతి ఆడబిడ్డ హిందూ సంస్కృతికి నిజమైన వారసురాలని, అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలి అని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో డివిజన్ ను అభివృద్ధి పథంలో

నడిపిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని సీనియర్ నాయకులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ అధ్యక్షులు, బీజేపీ పార్టీ నాయకులు దేవాలయ కమిటీ సభ్యులు ,భక్తులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏసిపి మాధవి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కౌశిక్

**సిటీటైమ్స్ ప్రతినిధి హుజురాబాద్**

కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో గల పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో డీఎస్పీగా పనిచేస్తూ గుండెపోటుతో రెండు రోజుల క్రితం మృతి చెందిన మహేష్ బాబు కుటుంబాన్ని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆదివారం సాయంత్రం కరీంనగర్లో పరామర్శించారు. మహేష్ బాబు సతీమణి మాధవి గతంలో హుజురాబాద్ సిఐగా పనిచేసిన విషయం పాఠకులకు గుర్తుండే ఉంటుంది. ఆమె సోదరుడు రమణమూర్తి సైతం గతంలో హుజురాబాద్ సిఐగా పని చేయడం జరిగింది. ప్రస్తుతం మాధవి హుజురాబాద్ సర్కిల్ ఏసిపిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ కారణంగా ఆమె భర్త డిఎస్పి మహేష్ ప్రతిరోజు హుజురాబాద్ నుండి కరీంనగర్ కు వెళ్లి విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం విధులలో పాల్గొనే నిమిత్తం కరీంనగర్కు బయలుదేరుతుండగా అస్వస్థకు గురి కావడంతో ఆయనను హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా గుండెపోటుతో డిఎస్పి మహేష్ బాబు మృతి చెందారు. నిన్న ఉదయం అనగా శనివారం కరీంనగర్లో మహేష్ బాబు అంత్యక్రియలు జరిగాయి. ఈరోజు స్థానిక శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ కు వెళ్లి ఏసిపి మాధవి కుటుంబ సభ్యులను... ఆమె కుమారులను ఓదార్చారు. పోలీస్ శాఖ ఒక మంచి అధికారిని కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మనోధైర్యంతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.



# పోలీసులపై ముల్తానీల దాడి

**ఇచ్చోడ, సిటీ టైమ్స్**

**ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం కేశవపట్నంలో ఉద్రిక్తత నెలకొంది. మొక్కలు నాటేందుకు వెళ్లిన అటవీ, పోలీసు శాఖ సిబ్బందిపై పోడు రైతులు దాడి చేశారు. ఈ దాడిలో జీపు ధ్వంసమైంది. పలువురికి గాయాలయ్యాయి. వారిని ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇచ్చోడ మండలం కేశవపట్నం అటవీ ప్రాంతంలో స్థానికంగా పోటీ వ్యవసాయం చేసుకుంటున్న ముల్తానీలు అటవీ శాఖ, పోలీసులపై దాడికి పాల్పడ్డారు. దీంతో 11 మంది సిబ్బందికి గాయాలయ్యాయి. అటవీ శాఖ అధికారులు పోలీసులకు కలిసి కవ్వాల్ టైగర్ రిజర్వు ప్రాంతంలోని 71 , 72 కంపార్ట్‌మెంట్లలో మొక్కలు నాటేందుకు వెళ్లారు.**







# సభకు సహకరించండి

**న్యూఢిల్లీ, సిటీ టైమ్స్**

ఈ నెల 21 నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాల నేపథ్యంలో కేంద్రం ఆదివారం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఉభయ సభల్లోని నేతలతో సమావేశమయ్యారు. ఈ భేటీకి కేంద్ర మంత్రి, రాజ్యసభాపక్షనేత జేపీ నడ్డా అధ్యక్షత వహించారు. పహల్గాం ఉగ్రదాడి, బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణ, ట్రంప్ కాల్పుల విరమణ వాదనలు వంటి అంశాలను ప్రతిపక్షాలు లేవనెత్తాయి.

పార్లమెంటు నియమాలు, సంప్రదాయాలకు అనుగుణంగా సమావేశాల్లో అన్ని అంశాలను చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్', భారత్ పాక్ కాల్పుల విరమణ విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న వాదనలపై ప్రతిపక్షాల లేవనెత్తే అంశాలపై తగిన విధంగా స్పందిస్తామన్నారు. పార్లమెంటు సమావేశాలు సజావుగా సాగడంలో ప్రభుత్వం, ప్రతిపక్షాల సమన్వయం అవసరమని పేర్కొన్నారు.

కేంద్ర మంత్రులు అర్జున్‌రామ్ మేఘ్‌వాల్, రాందాస్ ఆఠవలే, కాంగ్రెస్ నేతలు జైరాం రమేశ్, గౌరవ్ గొగొయ్, ఎన్సీపీఎస్పీ నాయకురాలు సుప్రియా సులె, డీఎంకే నేత టీఆర్ బాలు తదితరులు సమావేశానికి హాజరైనవారిలో ఉన్నారు. భారత్ పాక్ కాల్పుల విరమణపై ట్రంప్ ప్రకటనలు, పహల్గాం దాడికి దారితీసిన లోపాలు, బిహార్‌లో ఓటరు జాబితా సవరణ తదితర అంశాలపై ప్రధాని మోదీ పార్లమెంటులో సమాధానం చెప్పాలని కాంగ్రెస్ నేత గౌరవ్ గొగొయ్ డిమాండ్ చేశారు.

**సంతకాల సంఖ్య 100 దాటింది: కిరణ్ రిజిజు**

పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసన కోసం తీర్మానం ప్రవేశపెట్టేందుకు వీలుగా ఎంపీల సంతకాల సేకరణ ప్రక్రియ ఇటీవల ప్రారంభమైన విషయం తెలిసిందే. సంబంధిత తీర్మానంపై సంతకాలు చేసిన ఎంపీల సంఖ్య ఇప్పటికే 100 దాటిందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. లోక్‌సభలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెడతామని ఆయన ఇప్పటికే వెల్లడించారు. దిల్లీలోని అధికారిక నివాసంలో పెద్దమొత్తంలో కాలిపోయిన కరెన్సీ కట్టలు బయటపడిన వ్యవహారంలో జస్టిస్ యశ్వంత్ వర్మ చిక్కుకున్న విషయం తెలిసిందే. దీనిపై యశ్వంత్ వర్మ శుక్రవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## పగటికలలు కనడం
# మానుకోవాలి!




- **రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు**
- **రాష్ట్రంలో వర్షపాతంపై రివ్యూ చేశారా?**
- **కేసీఆర్, కేటీఆర్ పేరు ఎత్తకుండా సీఎం మాట్లాడరు**

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

పది సంవత్సరాలు సీఎంగా ఉంటానని చెప్పడానికి రేవంత్ రెడ్డి ఎవరు? అని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మండిపడ్డారు. సీఎం రేవంత్ పగటికలలు కనడం మానుకోవాలని సూచించారు. యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషిస్తుందని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. ఏ మీటింగ్ అయినా కేసీఆర్, కేటీఆర్ పేరు ఎత్తకుండా రేవంత్ రెడ్డి మాట్లాడరు అని విమర్శించారు. రాష్ట్రంలో వర్షపాతంపై రివ్యూ చేశారా? అని గండ్ర ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో గండ్ర వెంకటరమణా రెడ్డి మీడియాతో మాట్లాడారు. ' రాష్ట్రంలో రైతులు యూరియా దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మతం ప్రేక్షకపాత్ర పోషిస్తుంది. భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లిలో ఎరువుల కోసం రైతులు రోడ్డు ఎక్కారు. రైతుల పక్షాన మేము రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. కాంగ్రెస్ నేతలు రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌ను అమలు చేయడంలేదు. సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఏ మీటింగ్ అయినా కేసీఆర్, కేటీఆర్ పేరు ఎత్తకుండా సీఎం మాట్లాడరు. స్కూల్ పిల్లల మీటింగ్‌లో సైతం కేసీఆర్ పేరు ఎత్తకుండా రేవంత్ రెడ్డి మాట్లాడరు. రేవంత్ రెడ్డికి పరిపాలనపై అనుభవం లేదు. పది సంవత్సరాలు సీఎంగా ఉంటానని చెప్పడానికి రేవంత్ ఎవరు అని కాంగ్రెస్ ఎమ్మెల్యే అంటున్నారు. రేవంత్ రెడ్డి పగటికలలు కనడం మానుకోవాలి. రాష్ట్రంలో వర్షపాతంపై అసలు రివ్యూ చేశారా?' అని గండ్ర ప్రశ్నించారు.

## గల్లీగల్లీకి ఆలయాలు నిర్మిస్తాం: బండి సంజయ్

**హైదరాబాద్, సిటీ టైమ్స్**



"పన్నులు కట్టేది మనం. బిల్లులు కట్టేది మనం.. ఆలయాల కోసం, బోనాల కోసం పైసలియ్యాలంటూ ఏటా యాచించే దుస్థితి మనకెందుకు..?'' అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. తెలంగాణలో భాజపా అధికారంలోకి వస్తే ఎవరినీ యాచించే అవసరమే లేకుండా బోనాల ఉత్సవాలతో పాటు హిందువుల పండగలన్నింటికీ నిధులు కేటాయిస్తామని, పాతనగరంలో గల్లీ గల్లీకి ఆలయాలు నిర్మిస్తామని ప్రకటించారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని పలు ఆలయాలను ఆయన సందర్శించారు. లాల్‌దర్వాజా సింహవాహిని అమ్మవారిని దర్శించుకుని, భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. 'యూపీఏ పాలనలో ఉగ్ర భయంతో పాతనగరం వదిలి వెళ్లినవారంతా తిరిగి రావాలి. వారి రక్షణ బాధ్యత భాజపా తీసుకుంటుంది. ప్రస్తుతం అన్ని పార్టీలు 12శాతం ముస్లిం ఓట్లకు కక్కుర్తి పడుతున్నాయి. ఈ తరుణంలో మనం ఏం చేస్తే రామరాజ్యం వస్తుందో ఆలోచించాల్సిన అవసరం ఉంది. ప్రతి ఒక్కరూ హిందూ ధర్మ రక్షణ, సమాజ హితం, సనాతన ధర్మం కోసం పాటుపడాలి' అని పిలుపునిచ్చారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దే విజయం





- **సంక్షేమ పథకాలను కార్యకర్తలు గడపగడపకు చేరవేయాలి**
- **పార్టీలో కష్టపడిన వారికి స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యత**
- **టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

**మహబూబాబాద్ జిల్లా (తొర్రూర్ )సిటీ టైమ్స్ జులై 21:-**

తొర్రూరు మండలంలోని సోమారం గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ క్లస్టర్ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ పార్టీ దే విజయమని, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని, ప్రతి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయభే రి మోగించనున్నామని ధీమా వ్యక్తం చేశారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు స్థానిక ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఎవరు అధైర్యపడవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని, కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని, గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రైతు ఋణ మాఫీ లాంటి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జీ రాఘవ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, విద్యాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చాపల బాపురెడ్డి, పెదగాని సోమయ్య, ధరావత్ రాజేష్ నాయక్, యాకూబ్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, రామచంద్రయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు సహదేవ్, వీరస్వామి, గిరిధర్, అభిరామ్, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సోమారం ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
# 'స్థానికం'లో మద్దతుగా నిలవాలి

- **పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్**

**మహబూబాబాద్ జిల్లా (తొర్రూర్ )సిటీ టైమ్స్**

జులై 21:తన రాజకీయ అభివృద్ధికి అన్నివేళలా అండగా నిలిచిన సోమారం గ్రామ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ తెలిపారు. ఆదివారం మండలంలోని సోమారం గ్రామంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ సోమారం ప్రజలు గత కొన్ని దశాబ్దాలుగా తన నాయకత్వాన్ని బలపరుస్తున్నారని, తన దుఃఖంలో, సంతోషంలో గ్రామ ప్రజలు భాగస్వాములయ్యారని.. వారి రుణం తీర్చుకోలేనిదని పేర్కొన్నారు. త్వరలో తన తల్లి పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేస్తున్నానని, దానికై రూ.25 లక్షలు డిపాజిట్ చేయబోతున్నట్లు స్పష్టం



చేశారు. ట్రస్టు ద్వారా గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా ఆదుకుంటానని తెలిపారు. ట్రస్టును సైతం గ్రామస్తులే నిర్వహిస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ నాయకులను కలుపుకొని పోవడానికి కృషి చేయాలని, నాయకులను కలుపుకోకపోవడం వల్ల పార్టీకి నష్టం జరుగుతుందన్నారు. తాను బ్రాహ్మణుడినని.. తనకు పెళ్లి మంత్రాలు వచ్చు... చావు మంత్రాలు వచ్చునని పేర్కొన్నారు. 2001 నుంచి తాను చెప్పినవారు గెలిచారని... అదే కోవలో తాను చెప్పిన మేరకు తాజా ఎన్నికల్లో ఎమ్మెల్యేగా యశస్విని రెడ్డి విజయం సాధించిందని తెలిపారు. మనకు మద్దతుగా నిలిచిన వారికి అండగా ఉంటామని, ఇబ్బందులు కలిగిస్తే తగు రీతిలో సమాధానం చెప్తామని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తాను బలపరిచిన అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకుడు జాటోత్ బాలు నాయక్, మాజీ సర్పంచ్ లు తమ్మడపల్లి సంపత్, బానోతు చందులాల్, దర్శల కర్ణాకర్, యాకాంతం, స్థానికులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలంతా
# సుఖసంతోషాలతో ఉండాలి

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

లాల్‌దర్వాజ బోనాల సందర్భంగా సింహవాహిని అమ్మవారిని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ దర్శించుకున్నారు. దర్శన అనంతరం అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. దర్శనం తర్వాత మంత్రి పొన్నంమీడియాతో మాట్లాడుతూ... ఆషాఢ మాస బోనాల సందర్భంగా లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయు ఆరోగ్యాలతో ఉండాలని.. మంచి వర్షాలతో పాడి పంటలు సంవృద్ధి చెందాలని అమ్మవారిని వేడుకున్నా అని చెప్పారు.



'గత నెల 26న గోల్కొండ బోనాలతో ప్రారంభమై.. జూలై 1 బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం, 13వ తేదీ శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాలు, ఈరోజు లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారి బోనాలు జరుపుకుంటున్నాం. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నా. హైదరాబాద్ బోనాల ఏర్పాట్లలో రెవెన్యూ, జీహెచ్ఎంసీ, పోలీస్, దేవాదాయ శాఖతో సమన్వయం చేసుకొని ఎక్కడ ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశాం. హైదరాబాద్ ప్రజలు బోనాల పండగకు ఆతిథ్యం ఇచ్చారు. అమ్మవారి కటాక్షం, లక్ష్మి కటాక్షం, విద్యా కటాక్షం ఉండేలా అమ్మవారి ఆశీర్వాదం ఉండాలి. అమ్మవారి బోనాల సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

'ఎంతో ఘనంగా బోనాల ఉత్సవాలు తెలంగాణ రాష్ట్రంలో జరుపుకుంటున్నాం. రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. రాష్ట్ర ప్రజల తరుపున ఈ సమాజాన్ని, రాష్ట్రాన్ని క్షేమంగా చూడాలని, రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధిగా చూడాలని కోరుకున్నాము. ఆలయానికి తరలి వచ్చిన వేలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించి ఎంతో ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉంది. బోనాల ఉత్సవాలకు 20 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. ఈ ప్రాంత అభివృద్ధి, దేవాలయ అభివృద్ధికి తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నాం' అని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# అప్పుల బాధతో ఐదుగురు ఆత్మహత్య

- **గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘటన**
- **మృతులందరిదీ ఒకే కుటుంబం**
- **ముగ్గురు పిల్లలు, దంపతులు సూసైడ్**
- **విషం ఇచ్చి పిల్లలను చంపిన పేరెంట్స్**

**అహ్మదాబాద్, సిటీ టైమ్స్**

అప్పుల బాధ భరించలేక ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఆత్మహత్య కు పాల్పడ్డారు. ముగ్గురు పిల్లలకు విషమిచ్చి చంపి, ఆ తర్వాత దంపతులు విషం సేవించారు. గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లోని బగోదర లో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. ధోల్కా ఏరియాకు చెందిన విపుల్ వాఘేలా (32), సోనల్ వాఘేలా (26) ఇద్దరు దంపతులు. వారికి కరీనా (11), మయూర్ (8), ప్రిన్సీ (5) అనే ముగ్గురు పిల్లలు ఉన్నారు. విపుల్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ క్రమంలో అప్పులు పెరిగిపోయాయి. ఆటో కోసం తీసుకున్న లోన్‌కు కూడా ఈఎంఐ కట్టలేకపోయాడు.

ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున ముగ్గురు పిల్లలకు, భార్యకు విషమిచ్చి తాను కూడా విషం సేవించాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ఐదుగురిని అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. అయితే పరిశీలించిన వైద్యులు వారు అప్పటికే మరణించినట్లు ధ్రువీకరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



విపుల్ బంధువుల ద్వారా అతడి అప్పుల విషయం తెలుసుకున్నారు. అయితే విపుల్ ఎలాంటి సూసైడ్ నోట్ కూడా రాయకపోవడంతో ఆత్మహత్యకు మరేదైనా కారణం ఉందా అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# గుండెను కాపాడే టాప్ 7 ఆహార పదార్థాలు: కార్డియాలజిస్ట్ వెల్లడించిన జాబితా ఇదే

ఆరోగ్యకరమైన ఆహారం గుండె జబ్బులు, గుండెపోటు రాకుండా కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది. రోజువారీ ఆహారంలో పండ్లు, చిరుధాన్యాలు (మిల్లెట్స్) వంటి కొన్ని పదార్థాలు చేర్చుకుంటే, గుండె జబ్బులు వచ్చే రిస్క్ చాలా వరకు తగ్గిపోతుంది. విజయవాడలోని మణిపాల్ హాస్పిటల్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎన్. సందీప్, ఇచ్చిన ఇంటర్వ్యూలో, గుండె ఆరోగ్యానికి తీసుకోవాల్సిన కొన్ని ముఖ్యమైన చిట్కాలను పంచుకున్నారు.




**గుండెకు మేలు చేసే ఆహారం ఎందుకు ముఖ్యం?**

డాక్టర్ సందీప్ ఏమన్నారంటే, "ప్రస్తుతం మన దేశంలో మరణాలకు గుండె జబ్బులు ప్రధాన కారణాల్లో ఒకటిగా మారాయి. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లే గుండె జబ్బులు పెరగడానికి ముఖ్యమైన రిస్క్ ఫ్యాక్టర్స్‌గా తేలింది. ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం, గుండెకు మంచి చేసే ఆహారం తీసుకోవడం గుండె జబ్బులు రాకుండా నివారించడంలో చాలా కీలక పాత్ర పోషిస్తుందని ఎన్నో అధ్యయనాలు చెప్పాయి." అని వివరించారు.

పట్టణీకరణ, ఆధునిక జీవనశైలితో ప్రాసెస్ చేసిన ఆహారాల వినియోగం పెరిగిందని, ఇది దీర్ఘకాలంలో గుండెపై నెగెటివ్ ప్రభావాన్ని చూపుతుందని డాక్టర్ సందీప్ చెప్పారు. "మన సాంప్రదాయ ఆహారపు పద్ధతులను మళ్ళీ పాటిస్తూ, వాటిని ఆధునిక



పోషకాహార శాస్త్ర సూత్రాలతో కలిపితే, దీర్ఘకాలికంగా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు" అని డాక్టర్ సందీప్ అన్నారు.

జాతీయ, అంతర్జాతీయ మార్గదర్శకాలు ఈ కింది ఆహారాలను గుండెను కాపాడే అగ్రశ్రేణి ఆహారాలుగా గుర్తించినట్టు డాక్టర్ తెలిపారు.

1. మిల్లెట్స్ (చిరుధాన్యాలు)

"రాగి, జొన్నలు, సజ్జలు వంటి కొన్ని చిరుధాన్యాలను సూపర్ ఫుడ్స్‌గా చూస్తారు. వీటిని డయాబెటిస్, గుండె జబ్బుల రోగులు కూడా తినొచ్చు. ఈ ఆహారాల్లో పోషకాలు ఎక్కువగా, ఫైబర్ నిండుగా ఉంటాయి. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇవి రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్‌ను కంట్రోల్ చేయడంలో సహాయపడతాయి. ఇవే గుండె జబ్బులకు దారితీసే రెండు ప్రధాన రిస్క్ ఫ్యాక్టర్స్" అని ఆయన చెప్పారు.

2. ఆకుకూరలు

"పాలకూర, మెంతి వంటి ఆకుకూరల్లో పొటాషియం, నైట్రేట్లు వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా



ఉంటాయి. ఈ పోషకాలు ధమనుల పనితీరును మెరుగుపరుస్తాయి. అలాగే, రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో కూడా సహాయపడతాయి.." అని డాక్టర్ వివరించారు.

3. నట్స్ (గింజలు)

"బాదం, వాల్‌నట్స్ వంటి గింజల్లో ఒమేగా-3 ఫ్యాట్స్, ప్లాంట్ స్టెరాల్స్ ఎక్కువగా ఉంటాయి. ప్రతిరోజూ గుప్పెడు గింజలు తినడం వల్ల మీ శరీరంలో (మంచి కొలెస్ట్రాల్) పెరుగుతుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. ఇది ధమనుల్లో ప్లేక్ ఏర్పడే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది గుండె జబ్బులకు మరో పెద్ద కారణం." అని డాక్టర్ సందీప్ తెలిపారు.

4. కోల్డ్-ప్రెస్డ్ నూనెలు

"ఆవాలు, వేరుశనగ వంటి కోల్డ్-ప్రెస్డ్ నూనెలు రసాయన ద్రావకాలు, అధిక వేడితో తక్కువగా ప్రాసెస్ అవుతాయి. ఈ నూనెల్లో ప్రాసెస్ చేయని విటమిన్లు, మంచి కొవ్వులు ఉంటాయి. సమతుల్య ఆహారంలో భాగంగా, ఈ నూనెలు గుండెకు మేలు చేసే, అసంతృప్త కొవ్వులను అందిస్తాయి.." అని డాక్టర్ సందీప్ తెలిపారు.

5. పప్పుధాన్యాలు


"పప్పుధాన్యాల్లో మొక్కల ఆధారిత ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. బరువు నియంత్రణకు కూడా ఇవి ఉపయోగపడతాయి. శనగలు, రాజ్‌మా, పెసర, బీన్స్, బఠానీలు, పప్పులు వంటివి పప్పుధాన్యాలకు మంచి ఉదాహరణలు" అని ఆయన చెప్పారు.

6. తాజా పండ్లు

"జామ, ఉసిరి, దానిమ్మ వంటి తాజా, సీజనల్ పండ్లను మీ ఆహారంలో చేర్చుకోండి. ఇవి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి కి మంచి వనరులు. ఇవి గుండెపై ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గిస్తాయి" అని డాక్టర్ సందీప్ అన్నారు.

# లేబుల్ జాగ్రత్తగా చదవండి: సన్‌స్క్రీన్లలో దాగి ఉన్న ప్రమాదాల గురించి కార్డియాలజిస్ట్ హెచ్చరిక





సూర్యరశ్మి నుండి రక్షణ విషయానికి వస్తే, షెల్ఫ్ నుండి ఏ సన్‌స్క్రీన్ పడితే అది తీసుకుంటే సరిపోదు. చాలా ఉత్పత్తులు బ్రాడ్-స్పెక్ట్రమ్ రక్షణ, ఎస్‌పీఎఫ్ ప్రయోజనాలను అందిస్తామని వాగ్దానం చేసినప్పటికీ, అన్ని ఫార్ములేషన్లు ఒకేలా ఉండవు. కొన్నింటిలో ఆరోగ్య సమస్యలను పెంచే పదార్థాలు కూడా ఉండవచ్చు. చర్మాన్ని నిజంగా హాని నుండి కాపాడటానికి ఏం చూడాలి, ఏమి నివారించాలో కార్డియాలజిస్ట్, ఫంక్షనల్ మెడిసిన్ నిపుణుడు డాక్టర్ అలోక్ చోప్రా జూన్ 6న తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో వివరించారు.

**సన్‌స్క్రీన్లలో ఎలాంటి పదార్థాలను నివారించాలి?**

"అన్ని సన్‌స్క్రీన్లు ఒకేలా ఉండవు. కొన్నింటిలో మీ చర్మానికి నచ్చని రహస్య రసాయనాలు ఉంటాయి. తెలివిగా ఎంచుకోండి. లేబుల్ చదవండి. మీ చర్మాన్ని సరైన మార్గంలో రక్షించుకోండి" అని డాక్టర్ అలోక్ చోప్రా క్యాప్షన్‌లో రాశారు.

"మీ సన్‌స్క్రీన్ మీ హార్మోన్లకు నిశ్శబ్దంగా హాని కలిగించవచ్చు. చాలా వాణిజ్య సన్‌స్క్రీన్లలో ఎండోక్రైన్ డిస్ట్రప్టర్స్, క్యాన్సర్‌కు కారణమయ్యే రసాయనాలు నిండి ఉంటాయి. మీరు వాటిని మీ చర్మానికి అప్లై చేసినప్పుడు, అవి మీ రక్తప్రవాహంలో కలిసిపోతాయి. కాబట్టి, సన్‌స్క్రీన్ కొనే ముందు, మీరు దానిలో ఉండే పదార్థాలను జాగ్రత్తగా చదవాలి." అని హెచ్చరించారు.

హానికరమైన పదార్థాల జాబితాను వివరించారు."ఆక్సిబెంజోన్, మెథాక్సీసిన్నమేట్ లేదా అవోబెంజోన్ వంటివి కనిపిస్తే దానిని కొనవద్దు. ఇవి ఎండోక్రైన్ డిస్ట్రప్టర్స్, అంటే ఇవి మీ శరీర హార్మోన్ల సమతుల్యతకు అంతరాయం కలిగిస్తాయి. అలాగే, లేబుల్‌పై 'ఫ్రాగ్రెన్స్' అని ఉంటే, దానిని నివారించండి. ఆ ఒక్క పదం థాలేట్స్ మరియు పారాబెన్స్ వంటి రసాయనాల కలయికను దాచిపెట్టగలదు. ఇవి రెండూ హార్మోన్లను దెబ్బతీస్తాయి. దీర్ఘకాలిక ఆరోగ్య ప్రమాదాలతో ముడిపడి ఉన్నాయి..' అని వివరించారు.

**చర్మానికి సురక్షితమైన, మంచి సన్‌స్క్రీన్లు ఏవి?**

డాక్టర్ చోప్రా జింక్ ఆక్సైడ్ లేదా టైటానియం డయాక్సైడ్ వంటి పదార్థాలతో కూడిన మినరల్ ఆధారిత సన్‌స్క్రీన్లను ఎంచుకోవాలని సిఫార్సు చేస్తున్నారు. "ఇవి రక్తప్రవాహంలోకి శోషితమవకుండా చర్మం పైభాగంలో ఉంటాయి..' అని వివరించారు.

సరైన ఫేషియల్ సన్‌స్క్రీన్‌ను ఎంచుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఆయన మరింత నొక్కి చెప్పారు. "ముఖానికి వాడే సన్‌స్క్రీన్ల విషయానికి వస్తే, తెలివిగా ఎంచుకోవడం ఇంకా ముఖ్యం. ముఖ చర్మం మృదువుగా ఉంటుంది. ఎక్కువ శోషిస్తుంది. తరచుగా సూర్యరశ్మికి గురవుతుంది. అంటే మీ సన్‌స్క్రీన్‌లోని ఏవైనా విష పదార్థాలు మీ రక్తప్రవాహంలోకి త్వరగా చేరతాయి. చాలా వాణిజ్య ఫేస్ సన్‌స్క్రీన్లు తేలికైనవి లేదా జిడ్డు లేనివిగా మార్కెట్ అవుతుంటాయి. కానీ వాటిలో ఇప్పటికీ అదే హానికరమైన రసాయనాలు ఉంటాయి. బదులుగా, 'నాన్-కోమెడోజెనిక్' అని లేబుల్ చేసిన మినరల్ సన్‌స్క్రీన్ల కోసం చూడండి. అంటే అవి మీ రంధ్రాలను అడ్డుకోవని అర్థం. వాటిలో ఫ్రాగ్రెన్స్, పారాబెన్స్ మరియు సిలికాన్లు కూడా ఉండకూడదు." అని సూచించారు.





సిటీటైమ్స్
www.citytimesnews.com
సినిమా ముచ్చట్లు
epaper.citytimesdaily.com



## కల్యాణ్‌కి జోడీగా రాశీఖన్నా

పుష్కరకాలంగా కెరీర్‌ని కొనసాగిస్తున్న కథానాయిక రాశీ ఖన్నా. ఇప్పటివరకూ ఆమెకు అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్‌తో కలిసి నటించే అవకాశం దక్కలేదు. 'ఉస్తాద్ భగత్‌సింగ్'తో ఆ అవకాశాన్ని సొంతం చేసుకొంది. హరీశ్‌శంకర్ దర్శకత్వంలో పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్'. ఇందులో శ్రీలీల ఓ కథానాయికగా నటిస్తోంది. ఇద్దరు కథానాయికలకి చోటున్న ఈ కథలో మరో పాత్ర కోసం రాశీ ఖన్నాని ఎంపిక చేసుకున్నారు. ఇప్పటికే ఆమె సెట్‌లోకి అడుగు పెట్టారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా చిత్రీకరణ సాగుతోంది. పవన్‌కల్యాణ్‌తోపాటు, ఇతర తారాగణంపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. విజయవంతమైన 'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్ - హరీశ్‌శంకర్ కలయికలో రూపొందుతున్న చిత్రమిది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

## ఐదు నిమిషాలకే నిద్రలోకి..

భారీ తారాగణంతో వచ్చే సినిమాలపై ప్రేక్షకులతోపాటు సినీ తారలూ ఆసక్తి చూపుతారు. 'ఎప్పుడెప్పుడు బిగ్ స్క్రీన్‌పై వీక్షిద్దామా?' అని కళ్లల్లో ఒత్తులు వేసుకొని ఎదురుచూస్తుంటారు. ప్రీమియర్ షోలు వేస్తున్నారంటే.. ఎగబడిమరీ వెళ్తుంటారు. అయితే, షారుక్ ఖాన్-దీపికా పదుకొణె జంటగా ఫరాఖాన్ దర్శకత్వంలో వచ్చిన 'హ్యాపీ న్యూ ఇయర్' ప్రీమియర్ షో మాత్రం.. అందుకు భిన్నంగా సాగిందట. షో మొదలైన ఐదు నిమిషాలకే.. సినిమా తారాగణమంతా నిద్రలోకి జారిపోయిందట.ఈ విషయాన్ని ఇటీవల సినిమా దర్శకురాలు ఫరాఖాన్ వెల్లడించింది. 'హ్యాపీ న్యూ ఇయర్ కోసం మేము చాలా కష్టపడ్డాం. వరుసగా 40 రోజులపాటు భారత్‌లోని ప్రధాన నగరాల్లో ప్రమోషన్లు నిర్వహించాం. ఆ తరవాత మరో 20 రోజులు విదేశాల్లోనూ పర్యటించాం. ప్రమోషన్ల కోసం ఒక టీవీ షోను కూడా ప్రారంభించాం. ఇక సినిమా ప్రీమియర్ షోను దుబాయ్‌లో ఎంతో గ్రాండ్‌గా ఏర్పాటుచేశాం. సినిమాలో నటించిన సూపర్ స్టార్లందరూ దీనికి హాజరయ్యారు.



## నవ్వులు.. అల్లర్లు ఇంకాస్త ఆలస్యం

బాలీవుడ్ కథానాయకుడు అజయ్ దేవగణ్, మృణాల్ ఠాకూర్ జంటగా 'సన్ ఆఫ్ సర్దార్ 2' చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ రొమాంటిక్ కామెడీ చిత్రానికి విజయ్ కుమార్ అరోరా దర్శకత్వం వహించారు. ఇటీవలే విడుదలైన ఈ సినిమా ట్రైలర్, టీజర్‌లు ప్రేక్షకుల్ని నవ్వుల్లో ముంచెత్తాయి. ఈ నెల 25న ఈ చిత్రం రానున్నట్లు ఇప్పటికే వెల్లడించాయి సినీ వర్గాలు. ఇప్పుడు దీని కోసం అభిమానులు మరిన్ని రోజులు వేచి చూడాల్సిందే. తాజాగా కొన్ని కారణాల వల్ల ఈ చిత్రాన్ని ఆగస్టు 1న విడుదల చేయనున్నట్లు తెలుపుతూ.. ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది చిత్రబృందం. "నవ్వులు.. అల్లర్లకు ఇంకాస్త ఆలస్యం కానుంద"నే వ్యాఖ్యను జోడించింది. సంజయ్ మిశ్రా, ముకుల్ దేవ్, రవి కిషన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

## 'హరి హర వీరమల్లు' నిర్మాతపై ఫిర్యాదులు

నిర్మాత ఏఎం రత్నం పై డిస్ట్రిబ్యూషన్ సంస్థలు తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (టీఎఫ్‌సీసీ)లో రెండు వేర్వేరు ఫిర్యాదులు చేశాయి. నైజాం డిస్ట్రిబ్యూషన్‌కు సంబంధించి రెండు సినిమాలకుగానూ ఒప్పందం ప్రకారం ఇవ్వాల్సిన డబ్బును ఇప్పటి వరకూ ఇవ్వలేదని ఆరోపించాయి. రత్నం నిర్మించిన 'ఆక్సిజన్' సినిమాకి సంబంధించి దాదాపు రూ.రెండున్నర కోట్ల రికవరీపై ఏషియన్ ఎంటర్‌ప్రైజెస్, 'ముద్దుల కొడుకు', 'బంగారం' చిత్రాలకు సంబంధించిన రూ.90 వేల రికవరీపై మహాలక్ష్మి ఫిల్మ్స్ సంస్థలు ఫిర్యాదుల చేశాయి. రత్నం నిర్మించిన కొత్త సినిమా 'హరి హర వీరమల్లు' విడుదలకు ముందు ఆ బాకీ మొత్తం వసూలు చేయడంలో సహాయం చేయాలని అభ్యర్థించాయి. ఈ విషయంలో ఇతర డిస్ట్రిబ్యూటర్లు సహకరించాలని కోరాయి. పవన్ కల్యాణ్ హీరోగా రత్నం నిర్మించిన 'హరి హర వీరమల్లు' ఈ నెల 24న విడుదల కానుంది. ఆయన కుమారుడు జ్యోతికృష్ణ, క్రిష్ ఆ చిత్రాన్ని తెరకెక్కించారు.



## వసూళ్లు రూ.5,723 కోట్లు



ఈ ఏడాది ప్రారంభమై చూస్తుండగానే అప్పుడే ఆర్నెళ్లు గడిచిపోయాయి. ఎన్నో వైవిధ్యమైన చిత్రాలు బాక్సాఫీసు వద్ద అదృష్టాన్ని పరీక్షించుకున్నాయి. ఇందులో భాగంగానే ఈ ప్రథమార్థంలో మన ఇండియన్ బాక్సాఫీసుకు రూ.5,723 కోట్లు వసూళ్లు దక్కాయి. ఈ విషయాన్ని తెలుపుతూ శనివారం ఓర్మాక్స్ మీడియా 'ఇండియా బాక్సాఫీస్ రిపోర్ట్: జనవరి-జూన్ 2025' పేరుతో ఓ నివేదికను విడుదల చేసింది. "జనవరి-జూన్ నెలల్లో విడుదలైన సినిమాల బాక్సాఫీసు రాబడి రూ.5,723 కోట్లుగా ఉంది. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం బాక్సాఫీసు దగ్గర వసూళ్లు 14శాతం పెరిగాయి. ఇందులో భాగంగా 17 సినిమాలు రూ.100కోట్ల మార్క్‌ను దాటాయి" అని పేర్కొంది. ఈ నివేదికను ఆధారంగా చేసుకొని వసూళ్ల పరంగా ఏడాది ప్రథమార్థంలో రూ.693 కోట్ల భారీ వసూళ్లతో అగ్రస్థానంలో నిలిచింది హిందీ చిత్రం 'ఛావా'. దీని తర్వాత వెంకటేశ్ నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ఉంది. ఇదే పంథా కొనసాగితే ఈ ఏడాది బాక్సాఫీసు రూ.13,500 కోట్లతో రికార్డు స్థాయి వసూళ్లతో ముగియవచ్చని.. ఇది ఇండియన్ థియేటర్ మార్కెట్‌కు అత్యధిక వసూళ్లు సాధించిన సంవత్సరంగా మారుతుందని నివేదిక పేర్కొంది.

## గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.కోటి నజరానా



గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి నజరానా ప్రకటించింది. ఎన్నికల ముందు రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.10లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన రేవంత్‌రెడ్డి... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.కోటి ప్రోత్సాహకం అందిస్తామని చెప్పారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు పాతబస్తీ బోనాల సందర్భంగా తాజాగా.. రూ.కోటి నజరానా ప్రకటించారు. స్వయం కృషితో ఎదిగిన రాహుల్ సిప్లిగంజ్ యువతకు ఆదర్శమని ఈ సందర్భంగా సీఎం అన్నారు. ఓల్డ్ సిటీ నుంచి 'ఆస్కార్' వరకూ వెళ్లిన కుర్రాడంటూ రాహుల్‌ను 'గద్దర్' అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో సీఎం రేవంత్ కొనియాడిన విషయం తెలిసిందే. ప్రస్తుతానికి అతడికి 'గద్దర్' పురస్కారం దక్కలేదని, అతడి ప్రతిభకు తగ్గ అవార్డుగానీ, మరో ప్రోత్సాహకంగానీ ఇవ్వాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు సూచించారు.

## సినిమా ఆఫర్లు తగ్గాయి



దిగ్గజ నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ సినీ పరిశ్రమలో తన అనుభవాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను దళితుడినని తెలిసిన తర్వాతే తనకు సినిమా అవకాశాలు గణనీయంగా తగ్గిపోయాయని ఆయన వెల్లడించారు. ఈ వ్యాఖ్యలు సినీ వర్గాల్లో, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. దిగ్గజ నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. నటుడిగా, హాస్య నటుడిగా, విలన్‌గా, సహాయ నటుడిగా ఇలా వందల సినిమాల్లో నటించి ప్రేక్షకుల మన్ననలు పొందాడు. ఈ తర్వాత రాజకీయల్లో ప్రవేశించి శాసనసభ సభ్యుడిగా, మంత్రిగా తనదైన ముద్ర వేశారు. అయితే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న బాబు మోహన్ సినీ పరిశ్రమలో కుల వివక్ష ఉందని సంచలన వ్యాఖ్యలు చేశాడు. నేను దళితుడినని చాలా మందికి తెలియదు. ఈ విషయం నేను కూడా ఎప్పుడు బయటపెట్టలేదు. కానీ ఎప్పుడైతే నేను రాజకీయల్లోకి ప్రవేశించిన తర్వాత నా కులం బయటపడిందో అప్పటినుంచి బాబు మోహన్ దళితుడా అంటూ కామెంట్లు వినిపించేవి. ఇదే కారణంతో నాకు వచ్చే సినిమా ఆఫర్లు తగ్గిపోయాయి.

## కేరళలో... కలర్‌ఫుల్ పాటతో!

పరుగులు పెడుతోంది చిరంజీవి - అనిల్ రావిపూడి కలయికలోని సినిమా. పక్కా ప్రణాళికతో అనుకున్నట్టుగానే చిత్రీకరణ కొనసాగుతోంది. ప్రస్తుతం కేరళలో ఓ పాటని, కొన్ని కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. నాయకానాయికలు చిరంజీవి, నయనతారపై చిత్రీకరిస్తున్న ఈ పాట కలర్‌ఫుల్‌గా, మంచి మెలోడీతో సాగుతుందని సినీ వర్గాలు తెలిపాయి. పెళ్లి సందడితో సాగే ఈ పాట ఓ సంబరాన్ని కళ్లకు కట్టనుంది. "చిరంజీవిని స్టైలిష్‌గా ఆవిష్కరించనున్న చిత్రమిది. అనిల్ రావిపూడి మార్క్ వినోదంతో, ఒకప్పుడు చిరంజీవి తన సినిమాలతో చేసిన సందడిని గుర్తు చేస్తుంద"ని సినీ వర్గాలు తెలిపాయి. అయితే కేరళలో చిత్రీకరణ జరుగుతున్న ప్రదేశం నుంచి లీక్ అయిన కొన్ని వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంపై నిర్మాణ సంస్థ స్పందించింది. ఈ సినిమాకి సంబంధించిన అనధికారిక వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో పంచుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఓ ప్రకటనలో హెచ్చరించింది. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు.



Printed, Published and Owned by **B. PRAMOD KUMAR**, B258, Phase1, Vanasthalipuram, Hyderabad 70. Printed at Garuda Printers, Plot No.91, Sri Ramnagar Colony, Kharmanghat, Hyderabad500035, Telangana. Published at H.No. B258, Phase1, Vanasthalipuram, Hyderabad500070, Telangana. Editor : **N.Ramakrishna Reddy**, email: citytimestd@gmail.com, **RNI: APTEL/2001/5896**